క్లుప్తంగా

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

మిర్యాలగూడ : కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులందరు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏఓస్టెఫీగ్రాఫ్ ఆదివారం తెలిపారు. జూన్ 18 వరకు పట్టాలు పొందిన అర్హులని, 18 సంవత్సరాలు నిండి 59 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డుతో ఆగస్టు 5 వరకు ఏఈఓల వద్ద లేదా మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో రైతులు స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

హాలియా : ఆషాడ మాసం సందర్భంగా ఆదివారం పట్టణంలో ఎడమ కాల్వ కట్టపై ఉన్న దుర్గాదేవి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పంచామృత అభిషేకం, కుంకుమార్చన పూజలను నిర్వహించారు. భక్తులు పాల్గొని ఆలయంలోని దుర్గాదేవీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి, సైదిరెడ్డి, లింగారెడ్డి, నడ్డి రామచంద్రయ్య తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



హెల్త్ క్యాంప్‌లో పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

త్రిపురారం : ప్రతి ఒక్కరూ విధిగా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం త్రిపురారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రివర్ ఆస్పత్రి డాక్టర్లు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. డాక్టర్ల సూచనల మేరకు మందులను వాడాలని డాక్టర్లు సూచించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత హెల్త్ క్యాంపులను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారథ్వీ కార్యక్రమంలో డాక్టర్లు, గ్రామ పంచాయతీ పాలక వర్గం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షురాలిగా సునీతాదేవి

మిర్యాలగూడ అర్బన్ : ఆలిండియా మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ స్ జిల్లా అధ్యక్షురాలిగా కోట్ల సునీతాదేవి ఎన్నికయ్యారు. పట్టణంలో నిర్వహించిన డివిజన్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోట్ల భానుప్రకాశ్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కొల్లి మురళి, భీమనపల్లి సైదులు, హసీనాబేగం, శ్యాంసుందర్, హనుమంత్ నాయక్, భాగ్యశ్రీ, విజయలక్ష్మి, అనిత, చందు నాయక్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, వనమాల రమేష్, దుర్గయ్య తదితరులున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిడమనూరు : తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ అండ్ టెక్నీషియన్ ఫెడరేషన్ మండల కమిటీని ఆదివారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కోమటి విజయ్, ఉపాధ్యక్షుడిగా బోనగిరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా పోలే ధర్మయ్య, సహాయ కార్యదర్శిగా విప్పరవికుమార్‌లను ఎన్నుకున్నారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్‌వీఎస్ బ్రహ్మచారి పర్యవేక్షణలో నూతనకమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బాలస్వామి, జిల్లా ప్రదాన కార్యదర్శి హనుమంతు, జాని, మండలి పరమేష్, జహీర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బోనమెత్తిన అడవిదేవులపల్లి



అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న మహిళలు

అడవిదేవులపల్లి : ఆషాడ మాసంలో భాగంగా ఆదివారం అడవదేవుపల్లి మండల కేం ద్రంలో మహిసురమర్ధిని అమ్మవారిని కనకదుర్గ అమ్మవారిగా, ముత్యాలమ్మ, అంకాలమ్మలను ప్రత్యేకంగా అలంకించారు. ప్రతి సంవత్సరం పాడి పంటలు, పశు సంపద, ప్రజలు సుఖసంతోషాలతో చల్లంగా ఉండాలని గ్రామ అమ్మవార్ల బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. అనంతరం అమ్మవార్లను ప్రధాన పూజారీ వెలుటూరి రాంమోహన్‌శర్మ వేద మంత్రోత్సవాల మధ్య ప్రత్యేక పూజలను నిర్వహించారు. అదే విధంగా అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన మహిళలు బోనమెత్తారు. ఈ బోనాలను మంగళవాయిద్యాలు, మేళ తాళాలలో అమ్మవార్లతో అమ్మవారి ఆలయాలకు తరలివచ్చారు. తెల్లవారు ఝూము నుంచి నూతన వస్త్రాలను ధరించి మహిసాసురమర్ధి అమ్మవారు. ముత్యాలమ్మ, అంకాలమ్మ అమ్మవార్లకు బోనాలను సమర్పించారు.

నీలి మేఘమా.. జాలి చూపుమా!

- వరుణుడి కోసం రైతుల ఎదురుచూపులు
- వాడుబడుతున్న పత్తి మొలకలు
- ఇంకా సాగుకు నోచని వేలాది ఎకరాల భూమి



సరిగా మొలవని పత్తి చేను



గింజ విచ్చుకోని పత్తి మొలక

పెద్దవూర: జూన్ నెలలో కురిసిన వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో రైతులు పత్తి విత్తనాలు వేశారు. మండలంలో మొత్తం 25వేల ఎకరాలకు పైగా సాగు భూములు ఉండగా ఇరవై రోజుల కిందట కురిసిన మోస్తారు వర్షానికి మండలంలో 5వేల ఎకరాలకు పైగా పత్తి విత్తనాలు వేశారు. మండలంలోని బట్టుగూడెం, తుంగతుర్తి, పెద్దగూడెం, రామన్నగూడెం, పొట్టివానితండా, నాయినవాని కుంటతండా, గర్నెకుంట, వెల్మగూడెం, బసిరెడ్డిపల్లి, కొత్తలూరు, తమ్మడపల్లి, శిర్సనగండ్ల, పులిచర్ల, ఊట్లపల్లి, పర్వేదుల తదితర గ్రామాల్లో ఎర్ర చేలల్లో పత్తి విత్తనాలు వేశారు. కాని అప్పటినుంచి వరుణుడు ముఖం చాటేయడంతో పత్తి మొలకలు వాడుబడుతున్నాయి. భూమిలో సరైన పదును లేకున్నా రెండు, మూడు రోజులల్లోనైనా వర్షం రాకపోతుందా అని, పెద్ద వర్షం వస్తే కూలీలు దొరకరని భావించి రైతులు అధిక కూలి చెల్లించి పత్తి విత్తనాలు నాటారు. ఆలస్యంగా వేసిన పత్తి విత్తనాలు చాలా వరకు మొలకెత్తలేదు. మొలకెత్తినా అవి పత్తి గింజ విప్పుకోకుండానే ఎండిపోతున్నాయి. వేసవిని తలపిస్తున్న ఎండలకు తోడు వేడి గాలులకు మొక్కలు వాడిపోతున్నాయి. దీంతో మొక్కలు పెరిగే పరిస్థితి లేదు. పదును దాటి వర్షం కురిసి, వాతావరణం మారితేనే గాని పంటలు సాగు చేసే పరిస్థితిలో రైతులు లేరు. ప్రతి రోజూ వర్షం కోసం రైతులు మొక్కని దేవుడు లేడు, చేయని పూజలు లేవు. అయినా వరుణ దేవుడు కరుణించడం లేదు.

ఇప్పటికే ఎకరాకు రూ.6వేల ఖర్చు

చాలీచాలని వర్షం కురిసినా రైతులు అప్పటికే ఖరీఫ్ సాగు కోసం సిద్ధం చేసుకున్న భూముల్లో పత్తి విత్తనాలు వేశారు. ఇప్పటికే ఎకరా భూమిని కల్టివేటర్ వేయటానికి రూ.1200లు, అరకకు రూ.1000లు, పత్తి విత్తనాలకు రూ.2400లు, కూలీలకు రూ.1500లు కలిపి రూ.6వేలకు పైగా ఖర్చు చేశారు. వరుణుడు ముఖం చాటేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

సీజన్ ప్రారంభమై నెలన్నర గడుస్తున్నా..

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలన్నర రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు సరైన వర్షం పడలేదు. అప్పటికే భూములను సిద్ధం చేసుకున్న ఎర్ర భూముల్లో తప్ప చాలా గ్రామాల్లో రైతులు పత్తి విత్తనాలు వేయలేదు. ఎప్పుడు వర్షం కురుస్తుందా.. ఎప్పుడు విత్తనాలు వేయాలా అని రైతులు సిద్దంగా ఉన్నారు. ప్రతిరోజు సాయంత్రం సమయాల్లో దట్టమైన మబ్బులతో మేఘావృతం కావడం, అప్పుడే వర్షం కురుస్తుందన్నట్లుగా వాతావరణం ఒక్కసారిగా మారిపోవడంతో రైతులు వర్షం వస్తుందని ఆశ పడటం, తర్వాత ఈదురుగాలులతో మేఘాలు తేలిపోవడంతో నిరాశ పడటం పరిపాటిగా మారిపోయింది. వ్యవసాయంపై ఆధారపడే మండల రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఇప్పటివరకు పత్తి విత్తనాలు వేయని రైతులు తర్వాత వర్షాలు పడితే ఏ పంటలు వేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు.

వరుణుడు కరుణిస్తేనే బతుకు



ఇరవై రోజుల క్రితం కురిసిన వర్షానికి 5ఎకరాల్లో పత్తి విత్తనాలు వేశాను. ఇప్పటికే ఎకరాకు రూ.6వేలకు పైగా పెట్టుబడి అయ్యింది. విత్తనాలు విత్తిన నాటి నుంచి ఇప్పటివరకు వర్షాలు పడలేదు. సరైన పదును లేకపోవడంతో చాలా గింజలు మొలవలేదు. మొలిచిన మొక్కలు వేసవిని తలపిస్తున్న ఎండలకు వేడిగాలులు తోడుకావడంతో వాడుబడుతున్నాయి. ఎం చేయాలో పాలుపోవడం లేదు. వరుణుడు కరుణిస్తేనే మాకు బతుకులు.

– పున్‌రెడ్డి రాంరెడ్డి, రైతు, పెద్దవూర

బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి



తిరుమలగిరి : రాజవరంలో రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మండలంలోని రాజవరం గ్రామానికి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి నిధుల ద్వారా మంజూరైన రూ. 10లక్షల మట్టిరోడ్డు పనులను ఆదివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధికంగా నిధులను కేటాయిస్తుందని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో నిధులను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. గత పాలకులు గ్రామాల అభివృద్ధిని విస్మరిస్తే నేడు బీఆర్‌ఎస్ పాలనలో గ్రామాల రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కు ప్రజలు అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అంతకు ముందు ఆయనకు మహిళలు కోలాటంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ముత్యాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రంజిత్ యాదవ్, సర్పంచులు పోలేపల్లి సైదమ్మ అంజి, బాణావత్ కైకా బిక్షా నాయక్, బాసిరెడ్డి కుమారి వెంకట్‌రెడ్డి, నాయకులు అల్లి పెద్దిరాజు యాదవ్, రామణరాజు, మాజీ ఎంపీటీసీ పోలేపల్లి పెద మైసయ్య, పుల్లం రాజు, అద్దాల మల్లయ్య, లచ్చయ్య, మల్లయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు. నర్సింహా, లక్ష్మయ్య, శివ, లింగయ్య, పున్నయ్య పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలి



తిరుమలగిరి పెద్దబావితండాలో మాట్లాడుతున్న జైవీర్‌రెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఎన్నికల హామీలను విస్మరించిన కేసీఆర్‌కు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. ఆయన చేపట్టిన గిరిజన చైతన్య పాదయాత్ర ఆదివారం మండలంలోని శ్రీరాంపల్లి తండా, సీమపురికాలనీ, పెద్దబావితండా, అల్వాల తండాల్లో జరిగింది .ఈ సందర్భంగా జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ మరో ఐదు నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని, అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని అన్నారు. తన తండ్రి జానారెడ్డి చేసిన అభివృద్ధే తప్ప ఈ తొమ్మిదేళ్ల కాలంలో నియోజకవర్గంలో ఆవగింజంత అభివృద్ధి కూడా జరగలేదని విమర్శించారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే అధికార పార్టీ నాయకులు అవాకులు చెవాకులు పేలుతున్నారన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో అరాచకాలు పెరిగిపోయాయని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పుట్లూరి రాజశేఖర్‌రెడ్డి, గడ్డం సాగర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాంసాని చంద్రశేఖర్, ముని నాయక్ , సర్ధార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

త్రిపురారం : మండలంలోని అల్వాల పాడు గ్రామానికి చెందిన బొలిగోర్ల వెంకన్న ఇటీవల చెన్నాయిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో హత్యకు గురై మృతి చెందాడు. ఆదివారం సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్ రెడ్డి అల్వాల పడులో బొలిగోర్ల వెంకన్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చి రెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవి కుమార్, ఆలంపల్లి జానయ్య, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మ, గుడిపాటి రాంబాబు, గంగయ్య, మట్టయ్య, సైదా, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ బలోపేతానికి కృషి చేయాలి



బీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి రాజు

హాలియా : నాగార్జున సాగర్ నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి రాజు, జిల్లా ఇన్‌చార్జ్ పంబాల అనిల్ అన్నారు. ఆదివారం హాలియా పట్టణంలో ఏర్పాటు చేసిన బీఎస్పీ పార్టీ కార్యాలయాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ సాగర్ నియోజకవర్గంలో పోటీ చేస్తుందన్నారు. బహుజన సమాజ్ పార్టీని నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, కవులు, కళాకారులు, మేధావులు, యువకులు, విద్యార్థులందరూ ఆదరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతర పట్టణంలోని సాయిప్రతాప్ నగర్ కాలనీకి చెందిన పోగుల సైదిరెడ్డి, దాసరి వినోద్ బీఎస్పీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి బీఎస్పీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదిమల్ల వెంకటేశ్, నియోజకవర్గ అధ్యక్షుడు తంగెళ్ల సత్యనారాయణ రాజు, ఉపాధ్యక్షుడు బత్తుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి రమావత్ రమేష్ రాథోడ్, కోశాధికారి రేపాక నరసింహ, వివిధ మండలాల అధ్యక్షులు కొమ్ము రమేష్, జిల్లా మధు, అంగోతు శివ నాయక్, చరక శివ కుమార్, బీఎస్పీ నియోజకవర్గ మహిళా కన్వీనర్ బైరాగి విజయ, ఏర్పుల గోవిందమ్మ, నాయకులు సంజు నాయక్, వలికి సుధాకర్, ఆదిమల్ల సత్య నారాయణ, శేఖర్, నాగరాజు, రమేష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పరమేష్

తిరుమలగిరి(నాగార్జునసాగర్): టీఎస్‌పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని అల్వాల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపోలు పరమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని ఆదివారం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడారు. తన నియామకానికి సహకరించిన సంఘం జిల్లా అధ్యక్షుడు ఫణి కుమార్, ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి, మండల విద్యాధికారి తరి రాము, మండల అధ్యక్ష, కార్యదర్శులు మొక్క పరశురాంగౌడ్, ఆవుల మధు, రాష్ట్ర, మండల అసోసియేట్ అధ్యక్షులు సత్యనారాయణ, సైదిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్‌ఎస్ వంద సీట్లలో గెలుపు ఖాయం



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రంజిత్ యాదవ్

నిడమనూరు : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్)కు వంద సీట్లు గెలుస్తామని ఎస్‌ఆర్‌ఐ, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ఇంటింటికి వర్తింపజేసి కేసీఆర్ ప్రజల మెప్పు పొందుతున్నాడని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చి పారిశ్రామిక అభివృద్ధికి మంత్రి కేటీఆర్ విశేష కృషి చేస్తున్నారని చెప్పారు. విపక్షాలు ఎన్ని కుట్రలు, కుయుక్తులు పన్నిన ప్రజలు బీఆర్‌ఎస్‌ను ముఖ్యంగా కేసీఆర్, కేటీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, అందుకే అత్యదికంగా సెంచరీ (వంద) సీట్లలో బీఆర్‌ఎస్ అబ్యర్థులను గెలిపించడం ద్వారా హాట్రిక్ విజయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపా రు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

త్రిపురారం : మండలంలోని అల్వాల పాడు గ్రామానికి చెందిన బోలిగోర్ల వెంకన్న ఇటీవల చెన్నాయిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో హత్యకు గురై మృతి చెందాడు. ఆదివారం సమాచారం తెలుసుకున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ అల్వాల పాడులో వెంకన్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. అలాగే రాష్ట్ర బీఆర్‌ఎస్ నాయకులు పెద్దబోయిన శ్రీనివాస్ యాదవ్ రూ. 5వేలు ఆర్థికసాయం అందజేశారు. అనంతరం వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అల్వాల పాడు సర్పంచ్ రామయ్య, ఉప సర్పంచ్ సేవా నాయక్, వెంకన్న, కొనకంచి సత్యనారాయణ, సైదులు, చంద్రయ్య, చిన్న మట్టయ్య, కడియం సైదులు, రాజు, కృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి



దేవరకొండ : సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న రామస్వామి



దామరచర్లలో సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు



తిరుమలగిరి : గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతు ప్రకటిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ : పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఐద్వా జిల్లా అధ్యక్షులు వరలక్ష్మీ అన్నారు. మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు ఆదివారం ఆమె వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు కౌసల్య, సీఐటీయూ మండల కన్వీనర్ బైరం దయానంద్, శ్రీరాములు, కృష్ణారెడ్డి, సైదులు, జోలమ్మ, మేరమ్మ పాల్గొన్నారు.

దేవరకొండ : పంచాయతీ కార్మిలకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మెకు ఆయన హాజరై మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వెంకటరాములు, మల్లయ్య, వీరయ్య, నరసింహా, బోజయ్య, కిషన్,రమేస్, అంజమ్మ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల వంటావార్పు

మాడుగులపల్లి : మండల కేంద్రంలోని పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాలుగో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా కార్మికులు వంటావార్పు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ట్రెజరీ ద్వారా తమకు వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. పలు పార్టీల, సంఘాల నాయకుల నాయకులు కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు శ్రీనివాస్, పంచాయతీ కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు దర్శనం సైదులు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నరసయ్య, నాగరాజు, వెంకన్న, కృష్ణ, షమీం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

త్రిపురారం : సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులపై నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని పంచాయతీ కార్మికులకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాలె సాంబయ్య డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండ ఎమ్మెల్యే అనుచిత వాఖ్యలను నిరసనగా జీపీ కార్మికులతో కలిసి సాగర్ రోడ్డుపై ర్యాలీ తీసి రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికుల ర్యాలీకి సీపీఎం, సీఐటీయూ నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దైద శ్రీను, జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షు దేవోజు సురేష్, సీఐటీయూ కన్వినర్ నల్లగొండ నర్సా రెడ్డి, ముత్తమ్మ, హుస్సెనమ్మ,శ్రీకాంత్, నాగరాజు, ప్రహల్లద, లింగయ్య పాల్గొన్నారు.

నిడమనూరు : గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె ఆదివారం నాలుగో రోజుకు చేరింది. ఆదివారం సమ్మెకు సీఐటీయూ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అవుతా సైదులు సంఘీబావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు కోటేశ్వర రావు, సత్యనారాయణ, రాములు, విజయ్, సోమయ్య, రామలింగయ్య, వెంకటమ్మ, భాగ్యమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

పనికి తగిన వేతనం చెల్లించాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పనికి తగిన వేతనం చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ కృష్ణ నాయక్ అన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులతో పాటు దీక్షలో పాల్గొన్నారు. కృష్ణ నాయక్ మాట్లాడుతూ కరోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మేరావత్ ముని నాయక్, నాయకులు జటావత్ లాలు నాయక్, ధరావత్ హరి, నాగేశ్వర్‌రావు, బాలు, ముని, సూర తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ నిరంతర పోరాటం

దేవరకొండ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 75వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఏబీవీపీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలమల గోపిచంద్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ ముందుండి పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర జాయింట్ సెక్రెటరి లింగాల రాకేష్,శ్రావ్య,ఈశ్వర్,ఆకాష్,ప్రేమ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

డిండి : విద్యారంగ సమస్యలపై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం డిండి నగర కార్యదర్శి గొర్రె కార్తీక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏబీవీపీ 75ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఏబీవీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహేష్, మధు, నాగిని తదితరులు పాల్గొన్నారు.

12న ‘చలో వరంగల్’

మిర్యాలగూడ టౌన్ : వరంగల్‌లో ఈనెల 12న నిర్వహించే ఎమ్మార్పీఎస్ సమావేశానికి తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నేత దైద సత్యం మాదిగ అన్నారు. ఆదివారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహం సమీపంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘంతో పాటు ప్రజా సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం తొమ్మిదేళ్లు అయినప్పటికీ ఇచ్చిన మాటను నిలుపుకొలేకపోయిందన్నారు. అయితే ప్రధాన మంత్రి నరేంద్రమోదీని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ కలిసి ఎస్సి వర్గీకరణపై ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నట్లు సానుకూలంగా స్పందించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు ఉబ్బపల్లి కాశయ్య, వెంకటి, సూర్యనారాయణ, శ్రీనివాస్, ఆర్‌కె, శ్రీనివాస్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న దైద సత్యం

సీఎం కేసీఆర్‌తోనే బలహీనవర్గాల అభివృద్ధి



అవగాహన కల్పిస్తున్న పిల్లి రామరాజు యాదవ్

మాడుగులపల్లి : సీఎం కేసీఆర్‌తోనే బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆదివారం మండల కేంద్రంలో గడపగడపకూ తిరిగి ఆయన వివరించారు. పేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎంతో చేస్తున్నారని, మరోసారి ప్రజలంతా బీఆర్‌ఎస్‌ను ఆదరించాలని కోరారు. బీసీలకు రూ. లక్ష రుణం, కులవృత్తులకు ప్రోత్సాహకం, ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, రైతు బీమా, రైతుబంధు, దళిత బంధు పథకాలు అమలు చేసి సీఎం కేసీఆర్ అన్నివర్గాల న్యాయం చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గొర్రెల పెంపకందారుల సహకార సంఘం డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, మధు, జానయ్య, గురు, రంజిత్, క్రాంతి, పరశురాం, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ము, ధూళిని నియంత్రించాలని రాస్తారోకో



రాస్తారోకో నిర్వహిస్తున్న తాళ్లగడ్డవాసులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ నుంచి యాద్గార్‌పల్లికి వెళ్లే తడకమళ్ల రోడ్డులో దుమ్ము, ధూళి విపరింతంగా వస్తుందని, రాకుండా నియంత్రించాలని తాళ్లగడ్డ, ఇందిరమ్మ కాలీనలకు చెందిన ప్రజలు ఆదివారం గంటన్నరకు పై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ నిత్యం రద్దిగా ఉండే తడకమళ్ల రోడ్డులో ఒక వైపు దుమ్ము, దూళి మరో వైపు కంకర తెలి ఉండటంతో అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఇస్మాయిల్, వేణు, ఎస్‌కె కలీం, ఎస్‌కె గఫార్, ఎస్‌కె ఖలీల్, వెంకన్న, రాములు, వెంకట్, రాజు, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

డిండి : మండల కేంద్రానికి చెందిన కంపిలి లింగమ్మ అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందింది. మృతురాలి అంత్యక్రియల ఖర్చు కోసం 'డిండి యువత చేయూత' ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థిక సాయంగా ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏటి.కృష్ణ, దినేష్, వెంకటేష్, జనార్ధన్, లింగమయ్య, శ్రీనివాస్‌గౌడ్, గోవర్ధన్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



36ఏళ్ల తర్వాత ఒకే చోట కలిసిన పూర్వ విద్యార్థులు

దేవరకొండ : వారంతా...36ఏళ్ల క్రితం ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్నారు..జీవితంలో స్థిరపడ్డాక ఎన్నో ఏళ్ల తర్వాత తిరిగి మళ్లీ ఒక్క చోట చేరి తమ మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. రోజంతా అందరూ సంతోషంగా గడిపారు. దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1986–87కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు 236మంది పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ అనుభూతులను స్నేహితులతో కలిసి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.